RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 04 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 237



2లో

## వాసవి మాత ను దర్శించుకున్న సబ్ కలెక్టర్ త్రివినాగ్

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు గా

# నేడు బూచేపల్లి ప్రమాణస్వీకారం

**- తరలిరానున్న వైసిపి జిల్లా నాయకులు, కార్యకర్తలు**

**- సర్వాంగ సుందరంగా తయారైన జిల్లా వైసిపి కార్యాలయం**



అగ్ని న్యూస్, ఒంగోలు (అక్టోబర్ 03): జిల్లా కేంద్రం ఒంగోలులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నేడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పార్టీ నూతన కార్యాలయం కొత్త హంగులతో నూతన కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు ఈ కార్యక్రమానికి జిల్లాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమైన నాయకులు, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే లు, జడ్పీటీసీ లు, ఎంపీపీలు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఒంగోలు పార్టీ ఆఫీసు లో జరిగే ప్రమాణ స్వీకార ఉత్సవం కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని వైసిపి యూత్ జిల్లా అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చొరవతో

# ఇసుక పై వీడిన సందిగ్ధత



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 03): మంత్రి కొల్లు రవీంద్ర తో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు.నియోజకవర్గం లోని పలు సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా ఇసుక సమస్య ను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. టన్నేజీతో సంబంధం లేకుండా ఇసుక తీసుకెళ్లేలా మంత్రి ఆదేశాలు ఇచ్చినట్లు 2లో

### మాజీ ఎమ్మెల్యే కొండారెడ్డి కి

# మాతృ వియోగం







**- నివాళులు అర్పించిన పలువురు నాయకులు**



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 03): మాజీ శాసనసభ్యులు కెపి కొండారెడ్డి మాతృమూర్తి కుందూరు చెంచమ్మ (98) కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా తీవ్ర వృద్ధాప్యంతో బాధపడుతున్న ఆమె గురువారం తెల్లవారుజామున మార్కాపురం మండలం కొండేపల్లి లోని ఆమె నివాసంలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు లు కొండేపల్లి కి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి ని, తాజా మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి లను పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దేవి నవరాత్రుల మహోత్సవాలు ప్రారంభం

**- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు**



2లో

## వాసవి మాత ను దర్శించుకున్న సబ్ కలెక్టర్ త్రివినాగ్

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 03) : పట్టణం లోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ గురువారం రాత్రి దర్శించుకున్నారు. దసరా నవరాత్రులు ప్రారంభం కావడం తో, తొలిరోజు సబ్ కలెక్టర్ త్రివినాగ్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సబ్ కలెక్టర్ ను ఆలయ కమిటీప్రతినిధులు రామడుగు రమేష్,సూరె సుబ్బారావు, రాఘవేంద్ర, ప్రసాద్ తదితరులు సాధారంగా ఆహ్వానించి, పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేశారు. అనంతరం దసరా నవరాత్రులు అమ్మవారి ఆలయం లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సబ్ కలెక్టర్ కు వివరించారు.

## ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చొరవతో ఇసుక పై వీడిన సందిగ్ధత

మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్యే నారాయణ రెడ్డి తెలిపారు. ఎస్టేట్ లోని పలకల పరిశ్రమకు పూర్వ వైభవం తెచ్చేలా కృషి చేయాలని,రాయల్టీ ఫీజులు తగ్గించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు ఎమ్మెల్యే కందుల తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పారిశ్రామిక వేత్తలు వెన్నా పోలి రెడ్డి, గుప్తా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా దేవి నవరాత్రుల మహోత్సవాలు ప్రారంభం

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, త్రిపురాంతకం (అక్టోబర్ 03): దసరా నవరాత్రుల సందర్భంగా త్రిపురాంతకం పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ బాల త్రిపుర సుందరీదేవి ఆలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బాల త్రిపుర సుందరీదేవి ఉత్సవ ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 03): స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో గురువారం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ మాట్లాడుతూ మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ వారిచే రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. అలానే 200 మంది విద్యార్థినీ విద్యార్థులు రక్తదానం చేసినట్టు తెలిపారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో డాక్టర్ సాయి కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరు మంది పేకాట రాయుళ్లు అరెస్టు

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 03) : పట్టణ శివారు ప్రాంతం ఇందిరమ్మ కాలనీలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు గురువారం సాయంత్రం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 1650 స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ ఎస్ఐ రాజమోహన్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట వంటి జూదం ఆడుతుంటే సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.



## గజ్జలకొండ లో ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 03) :మండలం లోని గజ్జలకొండ గ్రామం లో శ్రీ రాజరాజేశ్వరి దేవి పీఠం నందుదసరా నవరాత్రులు గురువారం నుంచి ప్రారంభం అయ్యాయి. అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మొదటిరోజు గురువారం అమ్మవారికి ఉదయం కలశస్థాపన, నవగ్రహ మండపారాధన, పంచగవ్య ప్రాసన, అంకురారోపన మహన్యాస పూర్వక రుద్రాభిషేకం , మహలక్ష్మి గణపతి, నవగ్రహ హెూమము, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. తీర్థప్రసాదాలు వితరణ, అన్నసంతర్పణ జరిగినది. కార్యక్రమాలను శిరసనగండ్ల శ్రీనివాసులు, చంద్రశేఖర్ శర్మలు పర్యవేక్షించారు.



## విద్యుత్ షాక్ తో రైతు మృతి

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 03) : మండలంలోని బొందలపాడు గ్రామానికి చెందిన మారంరెడ్డి వెంకట సుబ్బారెడ్డి (53) గురువారం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. పొలం పనుల్లో ఉండగా విద్యుత్ షాక్ కు గురయ్యారు అని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వరద బాధితులకు శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ విరాళం



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 03) : పట్టణంలోని నెహ్రూ బజార్ లో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం తరపున సేవ కార్యక్రమము లో భాగముగా వరద బాధితులకు అండగా నిలిచారు. 25 వేల రూపాయల చెక్ ను ముఖ్య మంత్రి సహాయ నిధి క్రింద ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి ఆలయ కమిటీ ప్రతినిధులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మందిర ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ, కార్యదర్శి గోపాలుని హరి హర రావు,కోశాధికారి నాగరాజు, కమిటీ సభ్యులు గూటూరి రంగ ప్రసాద్, సూరే నాగేశ్వర రావు,విజయ్,సత్యం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందిరం తరపున చేసే కార్యక్రమాలను ఎంఎల్ఏ కందుల కొనియాడారు.

## వైభవంగా మొదలైన శరన్నవరాత్రి వేడుకలు



అగ్ని న్యూస్,కంభం(అక్టోబర్ 03): పట్టణంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా మొదలయ్యాయి. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు తొమ్మిది రోజులు వివిధ రకాల అలంకరణలతో భక్తులకు దర్శనమిస్తారు.గురువారం ఉదయాన్నే కలశపు బిందెలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ప్రజలు ,మహిళలు పిల్లలు,అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దసరా నవరాత్రుల మొదటి రోజైనా గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు.

## ఉచిత ఇసుక సరఫరా హామీని అమలు చేయాలని సిపిఎం నిరసన




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 03):ఉచిత ఇసుక సరఫరా హామీని అమలు చేయాలని కోరుతూ పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇసుక అందని ద్రాక్ష లాగా తయారైందని, డబ్బుంటే బంగారమైనా కొనుక్కోవచ్చు గానీ, ఇసుకను కొనలేని పరిస్థితి ఏర్పడిందని ఫలితంగా భవన నిర్మాణ కార్మికులు, సంబంధిత ఉప కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని హామీ ఇచ్చి 120 రోజులైనా కూడా ఉచిత ఇసుక హామీ అమలు జరగక పోగా, 1100 రూపాయల టన్ను ఇసుకను ప్రస్తుతం 2000కు ఇసుక ధరలు పెరిగాయని, అయినా కూడా ఇసుక అందుబాటులో రాలేదన్నారు.ఫలితంగా భవన నిర్మాణ రంగం నిర్మాణాలన్ని ఎక్కడికి ఎక్కడ నిలిచిపోయాయని, కార్మికుల ఉపాధి పైన తీవ్రమైన ప్రభావం పడిందని , రాష్ట్ర ప్రభుత్వం పాలసీల పేరుతో కాలయాపన చేస్తుందని, వెంటనే ఇసుకను అందుబాటులోకి తీసుకొచ్చేల ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించి, భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ఆధ్వర్యంలో గతంలో ఉండే అన్ని రకాల భీమా లాంటి సౌకర్యాలు అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని చెప్పిన హామీ నేటికీ నెరవేరలేదని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో లభించే ఇసుకను ఇతర రాష్ట్రాలకు అధిక ధరలకు అమ్మడం బ్లాక్ లో అధికార పార్టీ నాయకులు అమ్ముకుంటూ, కోట్ల రూపాయలు దండుకుంటున్నారు అనే చర్చ రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతుందని ఇసుక అక్రమ తరలింపు పై సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించే శిక్షించాలని ఇసుకను సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులో ఉండేలాగా వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మార్కాపురం మండల కార్యదర్శి గుమ్మా బాల నాగయ్య, సిపిఎం నాయకులు డీకేఎం రఫీ, జవ్వాజి రాజు, జె నాగరాజు, షేక్ నన్నేసా, షేక్ కరిముల్లా, ఏనుగుల సురేష్ కుమార్, ముఠా మేస్త్రిలు శివారెడ్డి, వెంకటరెడ్డి ,కాశిరెడ్డి, భవననిర్మాణ కార్మిక సంఘం నాయకుడు పిల్లి ప్రసాద్, షేక్ కరీముల్లా, నాగయ్య,సిపిఎం కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## జిల్లా ఎస్పీ దామోదర్ ను కలిసిన ఎమ్మెల్యే బూచేపల్లి



అగ్ని న్యూస్,ఒంగోలు (అక్టోబర్ 03): జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ను ఒంగోలులోని ఆయన కార్యాలయంలో దర్శి ఎమ్మెల్యే,ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు నిజాయితీగా, నిఖార్సుగా పని చేయాలని బూచేపల్లి ఆకాంక్షించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## తెగుళ్ళపై రైతులకు అవగాహన



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 03): మండలంలోని గోగులదిన్నె, రాయవరం గ్రామాలలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గోగులదిన్నె గ్రామంలోని కంది పంటను ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు రైతులతో కలిసి సందర్శించడం జరిగింది. కంది పంటలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి, ముఖ్యంగా ఎర్రి తెగులు ఉధృతి, దాని నివారణ చర్యల గురించి రైతులకు తెలిపారు.అనంతరం గోగులదిన్నె సచివాలయం యందు రైతులతో సమావేశం ఏర్పరచి వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా అందిస్తున్న పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గోగులదిన్నె, రాయవరం రైతు సేవా కేంద్రం సిబ్బంది శివ కుమార్, సౌజన్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 03): పట్టణంలోని దోర్నాల బస్టాండ్ నందు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ వెంకట ప్రవీణ్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు హాజరై పలువురితో సభ్యత్వాలు చేయించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశం కోసం పాటు పడుతూ దేశ రక్షణకు ప్రజలసంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందని అన్నారుదేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు సభ్యత్వం తీసుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సురేష్ ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 03): పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం ఒకవైపు పోరాటం చేస్తూనే మరోవైపు సామాజిక దృక్పథంతో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ అన్ని వర్గాల ప్రశంసలు పొందుతుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే సహకారంతో శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ అధ్యక్షతన ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం ఏమాత్రం లేని ఈ ప్రాంతంలో కరువు పరిస్థితులు ప్రజలను వెంటాడుతుంటాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కొద్దిపాటి అనారోగ్య సమస్యలు తలెత్తిన వైద్యశాలకు వెళ్లి చూపించుకోలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతుంటారని అలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని మా యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిబిరాన్ని ఎక్కువ సంఖ్యలో ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే వేసవి కాలంలో మంచినీటి చలివేంద్రాలు, పోటీ పరీక్షలకు హాజరయ్యే టు యువకులకు కోచింగ్ సెంటర్లు, రక్తదాన శిబిరాలు ఇలా అనేక సేవా కార్యక్రమాలను మా యూనియన్ నిరంతరం కొనసాగిస్తుందని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బందిని రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అభినందించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యూనియన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ సురేష్ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలకు రాష్ట్రంలోని అన్ని వర్గాల నుండి పెద్ద ఎత్తున ప్రశంసలు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ రాయలసీమలోని అన్ని ప్రాంతాలలో మా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు. మార్కాపురంలో జరిగిన వైద్య శిబిరానికి రోగుల నుండి మంచి స్పందన లభించిందని అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో 100 మందికి పైగా ఔట్ పేషెంట్లు రాగా అందులో 60 మందికి కంటికి సంబంధించిన శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించడం జరిగిందని అన్నారు.వీరందరిని తమ వాహనాలలో నంద్యాలకు తీసుకెళ్లి కంటి ఆపరేషన్లు నిర్వహించి తిరిగి స్వగ్రామాలకు పంపడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి డి కనకయ్య ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ సురేష్ కుమార్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె బాజీవలి, కార్యదర్శి బి శంకర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి, వార్త బ్రాంచ్ మేనేజర్ ఎం అల్లూరి రెడ్డి, జిల్లా యూనియన్ కోశాధికారి డి బాబి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె అన్ను, సుబ్రమణ్యం,శేఖర్,సుబ్బారావు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో రాజ్ కుమార్



అగ్ని న్యూస్,త్రిపురాంతకం (అక్టోబర్ 03): మండల నూతన ఎంపీడీవో గా జి. రాజ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయం అధికారులు, సిబ్బంది ఎంపిడిఓ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# వైసీపీ శ్రేణులు... ఒంగోలు కు తరలి రండి

**- ఎమ్మెల్యే తాటిపర్తి**

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (అక్టోబర్ 03): ఒంగోలు లోని నూతన వైసీపీ కార్యాలయంలో నేటి ఉదయం దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివ ప్రసాద రెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భం గాయత్రగొండపాలెం వైసీపీ కార్యాలయం నుండి ఉదయం 7 గంటలకు ర్యాలీగా ఒంగోలు బయలుదేరడం జరుగుతు ందని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. ఈ ర్యాలీలో యర్రగొండపాలెం నియోజకవ ర్గంలోని అయిదు మండలాల ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు,సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ వివిధ అను బంధ విభాగాల అధ్యక్షులు,సచివాలయ కన్వీనర్లు,వైసీపీ కార్యకర్తలు,అభిమానులు అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జగదాంబ మాత కు విశేష పూజలు



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 03): దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ జగదాంబ సమేత శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ఘనంగా దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీ మహా సరస్వతి దేవి శ్రీ శైలపుత్రి శ్రీ జగదాంబికా అమ్మవార్ల మూలవిరాట్ లకు కుంకుమ అర్చనలు విశేష అభిషేకములు ఆలయ ప్రధాన అర్చకులు వరుణ్ తేజ శర్మ నిర్వహణ లో జరిగాయి. సాయంత్రం అమ్మవార్లకు అలంకరణ విశేష పూజలు ఉభయ దాతలు వి. శ్రీనివాస్ దంపతులు ఘనంగా నిర్వహించారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల(అక్టోబర్ 03): పెద్ద దోర్నాలలోని శ్రీశైలం బస్టాండ్ లో ఎస్సై మహేష్ గురువారం వాహనాలను తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనదారులు లైసెన్సులు కలిగి ఉండాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. అనంతరం పరిమితికి మించి శ్రీశైలం దైవ దర్శనార్థం వెళ్తున్న భక్తుల వాహనాలు తనిఖీ చేసి ధ్రువపత్రాలు పరిశీలించారు. టాటా ఏసీ ట్రాలీ వాహనంలో పరిమితికి మించి భక్తులు ప్రయాణించటంతో వాహనానికి అపరాధ రుసుము విధించారు. అధిక లోడుతో ఇలా ఘాట్ రోడ్లో ప్రయాణిస్తే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని మందలించారు.

# వరద బాధితులకు విరాళాల వెల్లువ

అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 03): విజయవాడ వరద బాధితుల సహాయార్థం పెద్దారవీడు మండల టీడీపీ నాయకులు భారీ విరాళాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కి అందజేశారు. విరాళాలు అందచేసిన వారిలో.

(దేవరాజుగట్టు పంచాయతీ)
1 మెట్టు శ్రీనివాస్ రెడ్డి 50000
2 డి. వెంకటేశ్వర్ రెడ్డి 20000
3 చదలవడా లక్ష్మి రెడ్డి 10000
3 నాగేశ్వరరావు 5000
4 సయ్యద్ అబ్దుల్లా 5000

(పెద్దారవీడు పంచాయతీ)
1 గొట్టం శ్రీనివాస్ రెడ్డి 50000

(వైడిపాడు పంచాయతీ)
1 పాపిరెడ్డి 5000
2 మల్లారెడ్డి 5000
3 వై. ఈశ్వర్ రెడ్డి 5000
4 వై. సత్యనారాయణ రెడ్డి 5000
కోనంగి పాలంకయ్య 5000
5 టి. దానేలు 5000
6 కొర్రపోలు మరియాబాబు 5000
7 చిమ్మట వెంకటేశ్వర్లు 3000
8 నంబూరు ఆది నాసరయ్య 2000
9 అంబటి చెన్నారెడ్డి 2000
10 వై. వెంకటేశ్వర రెడ్డి 3000

బద్వీడు (పెగళ్లపాడు)
1 మూడమంచు కొండగురవయ్య 10000
2 కంచర్ల తిరిపాలు 10000

(ఎస్ కొత్తపల్లి పంచాయతీ)
1 టి. చిన్న వెంకట రెడ్డి 10000
2 టి. చంద్ర శేఖర్ రెడ్డి 10000

(మద్దలకట్ట పంచాయతీ)
1 భాస్కర్ రెడ్డి 10000
2 గాలి వెంకటేశ్వర్ రెడ్డి 10000

(గుండంచర్ల పంచాయతీ)
1 ఇండ్ల రామకృష్ణారెడ్డి 25000
2 సుబ్బరామిరెడ్డి (మాజీ విఆర్ఓ)25000
3. నందిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 5000
4. ఇండ్లా తిరుపతిరెడ్డి 5000

(ఓబులక్కపల్లి)
1. మల్లారెడ్డి 10000
2. కొండారెడ్డి 10000

(బి.చర్లపల్లి పంచాయతీ)
1. ఎ. శ్రీనివాసులు రెడ్డి 20000

( కలనూతల పంచాయితీ )
1. జంగిలి రాములు 20000
2. నేమిలయ్య 20000
3. డి. రంగారెడ్డి 10000
4. బాల చెన్నారెడ్డి 10000

(సానికవరం పంచాయతీ)
1. జి. యోగిరెడ్డి 5000
2. పి. వెంకటరమణ (బుజ్జి) 5000
3. పి. సుబ్బారావు 5000
4. గుంటక రమణారెడ్డి 5000
5. నాగిరెడ్డి 5000
6. యం. రమేష్ 5000
7. టి. ప్రసాద్ 5000
8. పి. రమణయ్య 2000

(చట్లమిట్ల పంచాయతీ)
1. జి. సత్యనారాయణ రెడ్డి 10000
2. డి. వెంకటేశ్వర్ రెడ్డి 10000

(రామాయపాలెం పంచాయతీ )
1. ఆదినారాయణ రెడ్డి 5000
2. లక్ష్మి నారాయణ రెడ్డి 5000
3. బి.వెంకటరెడ్డి 5000
4. యు. రమణ 5000
5. యం. వెంకీరెడ్డి 5000
6. కొమ్ము గురవయ్య 5000
7. కొమ్ముల చిన్నన్న 5000

(తంగిరాలపల్లి పంచాయతీ)
1. పిన్నిక వెంకటసుబ్బయ్య 10000
2. నక్కా శ్రీను 10000
3. లింగాల అబ్రహం 10000
4. తోకల యల్లయ్య 10000
5. తంగిరాల రామిరెడ్డి 5000

(కంభంపాడు పంచాయతీ) తెలుగుదేశం పార్టీ నాయకులు 25000

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బోడే నాయక్ తండాలో పొలం పిలుస్తుంది




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (అక్టోబర్ 03):దోర్నాల మండలం లోని చింతల, బోడే నాయక్ తండా గ్రామాలలో గురువారం వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ముందు గా గ్రామాలలో సాగు చేసిన ప్రత్తి, మిరప పంట లను క్షేత్ర సందర్శన చేసి రైతులకు పంటల పై సస్య రక్షణ చర్యలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పరిపూర్ణ, నీలా నాయక్, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ బాలు నాయక్, గ్రామల రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసమే పొలం పిలుస్తుంది కార్యక్రమం




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 03): మండలంలోని వీరభద్రాపురం, బోయలపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రం వద్ద గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు వీరభద్రాపురం సర్పంచ్, ఎంపీటీసీ ఆయా గ్రామ రైతులతో కలిసి గ్రామాల్లో సాగు చేస్తున్న ప్రత్తి, మిరప,కంది పొలాలను క్షేత్ర స్థాయి లో పరిశీలించటం జరిగినది. ఉద్యాన అధికారి పి ఆది రెడ్డి మాట్లాడుతూ మిరప పంటలో పై ముడత క్రింద ముడత ఆశించిందని ఈ పై ముడత లక్షణాలు తామర పురుగులు ఆకు అడుగుభాగాన చేరి రసం పీల్చడం వల్ల ఆకులు అన్ని పైకి ముడుచుకొని పోవడం, క్రింద ముడత నల్లి ఆశించడం వల్ల తిరగబడిన బోటు ఆకారంలోకి ఆకులు తిరుగుతాయని తెలియజేశారు. పై ముడత నివారణకు పిప్రోనిల్ గుళికలను ఎకరానికి ఎనిమిది కేజీలు చొప్పున పైరునాటిన 15 రోజుల నుండి 45 రోజుల్లో పైకి వాడి ఈ పై ముడతను అరికట్ట వచ్చని తెలియజేశారు. అదేవిధంగా క్రింది ముడత నివారణకు గంధకం లేదా వెటబుల్ సల్ఫర్ వాడి నివారించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులందరూ పురుగుమందులు, ఎరువులు విషక్షణారహితంగా వాడకుండా , పంటలకు అవసరమైన మోతాదులోనే వాడవలనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం ఐ ఎ ఓ రామయ్య మాట్లాడుతూ డ్రిప్పు కావాల్సిన ప్రతి ఒక్క రైతు మీ గ్రామాల్లో ఉన్న విఏఏ, విహెచ్ఏ లకు అప్లికేషన్ ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ యల్ . మాల్యాద్రిరెడ్డి, వీరభద్రపురం సర్పంచ్ యం. అరుణ కుమారి,ఎంపీటీసీ పి.వెంకట నారాయణ, బోయలపల్లె సర్పంచ్ పి.వెంకటేశ్వర్లు,మార్కెట్ యార్డు సిబ్బంది అంజి బాబు, వి ఏ ఏ రమేష్ బాబు,అంజి నాయక్, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.



# కొత్తకోట లో నీటి కటకట

## - ఆదుకోవాలని రైతన్నల వేడుకోలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 03): కొత్తకోట పంచాయతీ రైతులు  త్రాగు, సాగు నీటికోసం పడుతున్న ఇబ్బందులను గమనించి న్యాయం చేయాలని కొత్తకోట పంచాయతీ రైతులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను నాగ జ్యోతి ని కోరారు. మండలంలోని కొత్తకోట గ్రామ పంచాయతీలో గురువారం వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగజ్యోతి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో కొత్తకోట పంచాయతీ రైతులు  త్రాగు, సాగు నీటికోసం పడుతున్న ఇబ్బందులను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం లో వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతాల గుండా కాలువ ద్వారా కడప వరకు జలాలు పంపించే విధంగా ఏర్పాటు చేసి సర్వేలు నిర్వహించింది. దీని ద్వారా ఈ ప్రాంతాల గుండా నీటిని తీసుకెళ్తూ ఎటువంటి ఆయకట్టు లేకుండా, చెరువులకు నీరు పంపే ఏర్పాటు లేకుండా కేవలం ఓపెన్ కాలువ ద్వారా కడప జిల్లాకు మేలు జరిగే విధంగా నీటిని పంపడం కోసం ప్రయత్నించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని వాపోయారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగే విధంగా ఓ ప్రతిపాదనను గిద్దలూరు మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కొత్త కోట పంచాయతీ రైతాంగం వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి అర్జీ ద్వారా ప్రకాశం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. గిద్దలూరు ఏసీ గోడౌన్ల వరకు వచ్చిన వెలుగొండ ప్రాజెక్టు పైప్ లైన్ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ముందుగా గుండ్లమోటు ప్రాజెక్టు కు నీటిని పంపి, గుండ్లమోటు ప్రాజెక్టు నుండి కాలువను ఏర్పాటు చేస్తే గిద్దలూరు నుండి ఆదిమూర్తి పల్లె పంచాయతీ వరకు ప్రతీ చెరువు ను నింపేలా ఆయకట్టలు నిర్మిస్తే కంచిపల్లె, దిగువమెట్ట, కృష్ణంశెట్టి పల్లె, ముండ్లపాడు, కొత్త కోట, ఓబులాపురం, సంజీవరాయుని పేట, గడికోట, ఉయ్యాలవాడ, ఆదిమూర్తి పల్లె పంచాయతీల పరిధిలో ఉండే ప్రతీ గ్రామానికిసాగునీరు, త్రాగునీరు సమస్య ఉండదని, అలాగే గిద్దలూరు మున్సిపాలిటీ కి కూడా నీటి ఎద్దడీ ఉండదని, గిద్దలూరు నుండి ఆదిమూర్తి పల్లె వరకు  సస్యశ్యామలమవుతుందని మార్తాల సుబ్బారెడ్డి కొత్తకోట పంచాయతీ రైతాంగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి వినతి పత్రం ద్వారా తెలిపారు. ఈ ప్రతిపాదన వలన దాదాపు 10 గ్రామ పంచాయతీల రైతులుమద్దతు తెలుపుతున్నట్లు గిద్దలూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి తెలిపారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)